**06/07/2025 High Package Opportunity @ Amazon**

# సత్తా చాటిన మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు





**మన తెలంగాణ/మేడ్చల్ :** మల్లారెడ్డి మహిళ ఇంజినీరింగ్ కాలేజ్ 20212025 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో సత్తా చాటారు. మల్లా రెడ్డి మహిళ ఇంజినీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి ఎస్ ఈ) విభాగానికి చెందిన డి.శ్రుతి (21ఆర్హెచ్1ఈ0565), డి. శ్రావ్య (21ఆర్ హెచ్1ఏ0556) విశిష్టమైన విజయాన్ని సాధించారని మల్లారెడ్డి మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మాధవి లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినులు ప్రఖ్యాత అంతర్జాతీయ ఐటీ సంస్థ అయిన ఆమెజాన్ లో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ (ఎస్డిఈ) గా నియమితులయ్యారని తెలిపారు. వీరు ఇద్దరు రూ.46 లక్షల వార్షిక వేతనం (సిటిసి) పొందినట్లు తెలిపారు. అత్యుత్తమ స్థాయి వేతనం అని పేర్కొన్నారు. 2021 2025 బ్యాచ్కు చెందిన విద్యార్థులలో ఇది అత్యున్నత స్థాయిలో పొందిన ఆఫర్ కావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రోగ్రామింగ్, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, ఇంటర్న్షిప్లు, మాక్ ఇంటర్వ్యూలు వంటి అనేక అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఇది మా విద్యార్థినుల ప్రతిభకు, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ గొప్ప విజయానికి దోహదపడిన అధ్యాపకులకు, శిక్షణ విభాగం, విద్యార్థుల తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ

# అమెజాన్‌లో భారీ ప్యాకేజీ

## ఎస్‌డీఈలుగా మల్లారెడ్డి విద్యార్థులు



శ్రీశ్రావ్య



శృతి

మేడ్చల్, జూలై 5: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉండగానే భారీ వేతన ప్యాకేజీతో ప్రఖ్యాత ఐటీ సంస్థ అమెజాన్‌లో ఉద్యోగం సొంతం చేసుకున్నారు. కళాశాలలో సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్న శృతి, శ్రీశ్రావ్య రూ.46 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్లుగా నియామకమయ్యారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు అత్యున్నత వార్షిక వేతనంతో ప్రఖ్యాత సంస్థకు ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత హర్షం వ్యక్తం చేశారు.

# రూ.46 లక్షల వార్షిక వేతనంతో అమెజాన్‌కు ఎంపిక


శృతి


శ్రీశ్రావ్య

మేడ్చల్ పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ శివారు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు శృతి, శ్రీశ్రావ్యలు రూ.46 లక్షల ప్యాకేజీతో ప్రముఖ సంస్థ అమెజాన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్లుగా ఉద్యోగాలు సాధించారు. 2021-2025 బ్యాచ్‌కు ఇదే అత్యున్నత ప్యాకేజీ అని కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత అన్నారు. విద్యార్థినులను అభినందించారు. వీరి విజయం విద్యార్థులు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

సాక్షి

# విద్యార్థినులకు రూ.46 లక్షల భారీ ప్యాకేజీ


శృతి


శ్రీశ్రావ్య

**మేడ్చల్‌రూరల్ :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో ఉండగానే భారీ వేతన ప్యాకేజీతో ప్రఖ్యాత ఐటీ సంస్థ అమెజాన్ కంపెనీలో ఉద్యోగం సొంతం చేసుకున్నారు. కళాశాలలో సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్న శృతి, శ్రీశ్రావ్య రూ.46 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్లుగా నియమితులయ్యారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు అత్యున్నత వార్షిక వేతనంతో ప్రఖ్యాత సంస్థకు ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ప్రతిభ, అధ్యాపకుల అంకిత భావంతో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

06/07/2025 | Hyderabad(Medchal) | Page : 11
Source : https://epaper.sakshi.com/